# పెళ్లి వద్దంటూ యువతి ఆత్మహత్య

**చౌటకూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** బంధువుల అబ్బాయితో వివాహం ఇష్టం లేదంటూ యువత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన చౌటకూరులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్‌కు చెందిన ఎల్లయ్యోల్ల విజయ తన భర్త కిష్టయ్య గతంలోనే మృతి చెందిఉండటంతో కుమార్తె రుక్మిణి (18) తన నానమ్మ దగ్గర గ్రామమైన చౌటకూరులో ఉంటోంది. చిన్నతనంలోనే రుక్మిణిని తమ బంధువులైన హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన పండుగ లింగమ్మ, అంజయ్యల కొడుకు అనిల్‌తో వివాహం చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే అనిల్‌తో పెళ్లి జరిపిస్తామని రుక్మిణికి చెప్పగా తనకు అనీల్‌తో పెళ్లి ఇష్టం లేదని చెప్పి ఇంట్లోకి వెళ్లి ఇంటి పైకుప్పుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# బీఆర్ఎస్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ

**మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ హఫీజ్**

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ పాలన ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా ఉందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ హఫీజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మా ట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు పోరాటాలు, ఆందోళనలు చేయడం సహజమని, అది రాజ్యాం గం కల్పించిన హక్కు అన్ని విషయం మరిచి బీఆర్ఎస్ నేతలు వీధి రౌడిల్లా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు విసిరే ఎంగిలి మెతుకులకు అలవాటు పడ్డ కొందరు మెదక్ ప్రయోజనాలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ చరిత్ర తెలియ కుండా మాట్లాడటం అవివేకం అన్నారు. మెదక్ మెడికల్ కళాశాల విషయం జరిగిన అన్యాయంపై మాట్లాడటం నేరం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ప్రత్యేక స్థానం ఉందన్న విషయాన్ని గుర్తెరగాలని హితవు పలికారు.



రోడ్డుపై వంటావార్పు నిర్వహిస్తున్న దృశ్యం

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

**జేరిపోతుల జనార్ధన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి..క్రమబద్ధీకరణ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు గత 13 రోజులు చేస్తున్న శాంతియుత నిరసన దీక్షకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 15 యేండ్లుగా ప్రభుత్వ విద్యా వవస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేసి ఉద్యోగ భద్రత కల్పిం,ఇ జీవితా బీమా రూ.10 లక్షల, ఆరోగ్య బీమా రూ.5 లక్షలు అందించాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు అండగా ఉంటమన్నారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. కార్యరకమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలకిషన్, నవీన్, నాయకులు కరుణాకర్, రాకేష్ పాల్గొన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నవీన్, రాజేందర్, రామ్‌లక్ష్మణ్‌లు ఉన్నారు.

## మంత్రి కేటీఆర్ వద్దకు చేరిన నర్సాపూర్ పంచాయితీ?

**- స్థానం వదలనని సిట్టింగ్ ఎమ్మెల్యే గట్టి పట్టు**

**శివ్వంపేట, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ అయిన భారత రాష్ట్ర సమితి ఇదివరకే దాదాపు అన్ని అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల పేర్లు ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా పెండింగ్‌లో ఉన్న నాలుగైదు స్థానాల్లో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని అధిష్టాన వర్గం పెండింగ్‌లో పెట్టడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు టికెట్‌ను ఆశిస్తున్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాకిటి సునితారెడ్డిలు తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఒక వైపు సునితారెడ్డికే టికెట్ ఖరారైనట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సునితారెడ్డికి టికెట్ కేటాయిస్తే నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీన పడుతుందని, తద్వారా మరో పార్టీ అభ్యర్థికి విజయం కలిసి వస్తుందని పార్టీ శ్రేణులు అంటున్నట్లు తెలుస్తుంది. ఇదే అంశాన్ని సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకొని ముఖ్యమంత్రితో పాటు కేటీఆర్‌ను కలిసి మరోసారి అవకాశం ఇవ్వాలని గట్టిగా కోరినట్లు సమాచారం. అదేకాకుండా మదన్‌రెడ్డి అంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముఖ్యమైన వ్యక్తి అని పార్టీ శ్రేణులు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిట్టింగ్‌లకు అవకాశం ఇచ్చిన విధంగానే తనకు కూడా ఇవ్వాలని మదన్‌రెడ్డి కేటీఆర్‌ను మంగళవారం సాయంత్రం కలిసి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీ గర్జన సభలో రాష్ట్ర బీసీ సంఘం చేసిన తీర్మాణంలో నర్సాపూర్ స్థానం నుండి బీసీ వాదిగా ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణకు అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టాన వర్గానికి తీర్మాణం లేఖను పంపినట్లు తెలిసింది. నర్సాపూర్ స్థానాన్ని ఆశిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు సునితారెడ్డి ఆవకాశం ఇవ్వకపోతే బీసీ వాదం పేరుతో అధిష్టాన వర్గం యువ నాయకుడు శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ పేరును ప్రకటించే అవకాశం లేకపోలేదు.

## వేరువేరు కారణాలతో ఇరువురి మృతి

**-జానకంపల్లిలో విషాదం**

**మెదక్ రూరల్, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** వేరు వేరు కారణాలతో ఇరువురు రైతులు అకాల మృతి చెందడంతో మండల పరిధిలోని జానకంపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే విద్యుత్ ఘాతంతో ప్రమాదవశాత్తు గుడాల యాదగిరి మృతి చెందగా, మనస్తాపంతో నెల్లి సత్యనారాయణ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామంలో ఒకే రోజు ఇద్దరు రైతులు వేరు వేరు కారణాలతో మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. యాదగిరి భార్య గంగమ్మ, నెల్లి సత్తయ్య భార్య లక్ష్మీల ఫిర్యాదు మేరకు మెదక్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సిద్దిపేట డీటీఓ దుర్గాప్రసాద్ సస్పెండ్ ?.

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా రవాణాశాఖ అధికారిగా పని చేసిన దుర్గాప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. గత యేడాది సిద్దిపేట డీటీఓగా వచ్చిన దుర్గాప్రసాద్‌పై అవినీతి అరోపణల నేప థ్యంలో గత వారం కార్యాలయంలో ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి విచారణ చేపట్టారు. కార్యాలయంలో పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం దుర్గాప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. డీటీఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దుర్గాప్రసాద్ వివాదస్పదుడుగానే మెదులుతు వచ్చారు. ఓ ఎజెంట్‌తో గొడవకు దిగడంతో సదరు వ్యక్తి టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దుర్గాప్రసాద్ కార్యాలయంలో వసూళ్లకు పాల్పడినట్లు అరోపణలు సైతం వచ్చాయి. దీంతో దుర్గాప్రసాద్‌పై ఎజెంట్లు, బాధితులు ఫిర్యాదులు చేయడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా ప్రభుత్వం అతన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

**టిఎస్ఎఫ్ బీసి యాత్రను జయప్రదం చేద్దాం : ఖాజా పాషా**

**కంది, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** అక్టోబరు 1వ తారీఖున తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ యాత్రను విజయ వంతం చేయాల్సిన అవసరం ్రతి ఒక్కరిపై ఉందని టిఎస్ఎఫ్ నాయకులు ఖాజా పాషా పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఖాజా పాషా మాట్లాడు తూ బీసీ రాజకీయ చైతన్య ప్రచార యాత్ర రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి వేణుగోపాల్ నాయకత్వంలో నిర్వహిస్తున్నామన్నారు. బీసీలకు 60 శాసన సభ సీట్లను కేటాయించాలని ఖాజా పాషా డిమాండ్ చేశారు.

# తెలంగాణ పట్ల బిజెపికి బరువు లేదు

# కాంగ్రెస్‌కు బాధ్యత లేదు

**హుస్నాబాద్‌లో రూ.19వేల కోట్లతో సమీకృతభవనాలు : మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**హుస్నాబాద్,సెప్టెబంరు13,ప్రభాతవార్త :** ఒకప్పుడు హుస్నాబాద్‌కు రావాలంటే గంతలతో ఉయ్యాల ఊగుతూ వచ్చే పరిస్థితి ఇపుడు అందమైన చక్కటి రహదారులతో ఏ ఊగుడు లేకుండా సీదాగా పోతున్నాం అపుడేమో అప్పటి సమైఖ్యాంధ్ర పాలనతో అంతా దోపిడినే చూసాం కానీ ఇపుడు అలాంటి పరిస్థిత లేదు.తెలంగాణ రాష్ట్రం పోరాడి సాధించుకున్నాక మన స్వయం పాలనలో 7752కోట్ల రూపాయలు వెచ్చించి ఎంతో అభివృద్ధి చేసుకున్నాం ఇపడు 19వేల కోట్ల రూపాయలు పెట్టి సమీకృత భవనాలను నిర్మించుకుని ఆరంభించుకోవడం సంతోషదాయకమని తన్నీరు హరీష్‌రావు వ్యాఖ్యానించారు. సమీకృత భవన కార్యాలయ సముదాయం ప్రాంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కొత్త బిచ్చగాడు పొద్దుఎరుగని చందంగా ఎన్నికల సమీపించాయంటే తట్టా బుట్టా సర్దుకుని ఓ కాంగ్రెస్ పార్టీ టెంట్లు వేసుకుని స్టంట్లు చేస్తదని ఆయన విరుచుకుపడ్డారు. హుస్నాబాద్ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు రహదారులు నిర్మించుకున్నామని దాంతో పాటు ఇక్కడి మెట్టప్రాంత రైతాంగానికి పచ్చటిపొలాలతో కరువు తీరిపోయేలా అందునా వలసలు ఆగిపోయేలా 2500కోట్ల రూపాయల వ్యయంతో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసుకున్నామని హరీష్‌రావు అన్నారు.ఇక రాబోవు రోజులలో హుస్నాబాద్ ప్రాంతంలో రెండు పంటలకు ధోకా ఉండబోదని హామీ రైతాంగానికి ఇచ్చారు.ఈ అరవై ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలే దని చెబుతూ వారి ప్రజలకు మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఏమైనా అభివృద్ధి గురించి ఆలోచించిదా అని ప్రశ్నించారు.ఇటీవల ఎన్నికైన రాష్ట్రాలలో ఇచ్చిన మేనిఫెస్టోకు అనుగుణంగా ఒక్క హామీ అయినా అమలు చేస్తుందా చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అయినా కాంగ్రెస్ పార్టీ నేర్చుకోవాలని వారికి హితవు చెప్పారు.ఇక కేంద్రం గురించి చెప్పాలంటే నిందలు వేయడంతో పాటు మతమత్వాన్ని పెంచి పోషించడమే బిజెపి నైజం అని హరీష్‌రావు మండిపడ్డారు. అబద్దాల కాంగ్రెస్ పార్టీకి విజయాలను సాధించిన బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో అసలైన పోటీ అని హరీష్‌రావు అన్నారు.ఈ మారు కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా విజయం మాత్రం బిఆర్ఎస్ పార్టీదేనని బల్లగుద్ది మరీ ఘంటాపథంగా చెప్పారు. హుస్నాబాద్ శాసనసభ్యులుగా సతీష్‌కుమార్‌తో పాటు తెలంగాణ ప్రజానీక ం ఎనాడో నిర్ణయం తీసుకుని కెసిఆర్‌ను మూడోవసారి గెలిపించుకుని హ్యాట్రిక్ అందిస్తామని చెఊతున్నారని హరీష్‌రావు అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

**ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు**

**నంగునూర్/సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** నంగునూర్ మండల పరిధిలోని దర్గాపల్లిలో బుధవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో వెలమ కమ్యూనిటీ హాల్, శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం, గొర్ల షెడ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే సీసీ రోడ్డు, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వలన రైతులకు ఎంతో లబ్ధి చేకూరి రైతులకు ఎండాకాలంలో కూడా కాలువల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దర్గాపల్లిలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రూ.7 కోట్ల బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. 125 మందికి స్ప్రింకర్లు పంపిణీ చేసిన ట్లు తెలిపారు. ప్రతి రైతు అయిల్‌ఫామ్ సాగుపై మొగ్గు చూపాలన్నారు. రూ.300 కోట్లతో నర్మెటలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉమావెం కటరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, వెంకటరెడ్డి, బాలయ్య, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**456 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీటీసీ భవన్‌లో అర్హులైన 456 మంది లబ్దిదారులకు బుధవారం జీవో 59 కింద శాశ్వత హక్కులు కల్పించి ధృవీకరణ పట్టాలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలిసి మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు. పేదల ఇబ్బందులను గమనించిన సిఎం కెసిఆర్ స్థలాలు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి 58,59 జీవోలను తీసుకవచ్చి వెసులుబాటు కల్పించి అండగా భరోసాగా నిలిచారని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. పేదల కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధియే కెసిఆర్ లక్ష్యం

**గోదావరి జలాలతో కళకళలాడుతున్న చెరువులు కుంటలు : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

**మర్కుక్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, కులవృత్తుల అభివృద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని, ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మర్కుక్‌లోని కొండపోచమ్మ సాగర్ జలాశయంలో 7వ విడత ఉచిత చేపపిల్లలు, రొయ్య పిల్లలను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి వదిలారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ కుల వృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని, రాష్ట్రంలో ఒకప్పుడు ఎడారిగా ఉన్న ప్రాంతాలను గోదావరి జలాలతో పచ్చని పంటపొలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాధించిన విజన్ కలిగిన నాయకుడు కెసిఆర్ అని పేర్కొన్నారు.



కొండపోచమ్మసాగర్‌లో చేపపిల్లలను వదులుతున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం నుండి నూతనంగా ఏర్పాటుచేసిన మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టులతో చెరువు కుంటలను నింపి రైతులకు సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుకుంటలను అభివృద్ధి చేసి భూగర్భ జలాలను పెంచడంతో పాటు ఉచితంగా చేపపిల్లలను అందించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ ముదిరాజ్, మత్స్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపిడిఓ ప్రవీణ్, సర్పంచ్‌లు భాస్కర్, భాగ్యబిక్షపతి, రైతు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

## అబద్దం వాగ్దానాలతో మోసం చేస్తున్న సిఎం కెసిఆర్

**మాజీ మంత్రి చంద్రశేఖర్**

**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** అబద్దం వాగ్దానాలతో ప్రజలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మోసం చేస్తూ వస్తున్నారని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త డాక్టర్ ఎ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యక ర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమా వేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ హయాంలో కొనసాగిన అభివృద్ధి పనులే కానవ స్తున్నాయని, బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని విచారం వ్యక్తం చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి హరీష్‌రావు చెరుకు రైతులను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెరుకు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామి చేశారు. రైతుల సహకారంతో చక్కర కర్మాగారాన్ని మనమే నడుపుకుందాం అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువుల పంపిణి అని ప్రకటించిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అధికా రంలోకి వచ్చాన ఆ మాటనే మరిచిపోయారన్నారు. ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.తెలంగాణలో 5వందల పాఠశాలలను మూ సేసి 5వేల వైన్ షాప్‌లను తెరిపించిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్, కోహీర్ మండలాల ఎం పిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, మాధవి, పిసీసీ కార్యదర్శి బొల్లు కిషన్, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలా ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, పి రామలిం గారెడ్డి, హనుమంతరావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

**పార్టీకి సీనియర్ నేత రాజీనామా**

**మెదక్ రూరల్, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** భారసాలో బీసీ నేతలకు అన్యాయం జరుగుతుందని, ప్రాధాన్యత కొంచెం కూడా లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత తీగల భూమలింగం గౌడ్ అన్నారు. బుధవారం మెదక్‌లోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబానికే పదవులు, బీసీలలో నేతలే లేనట్లు రాష్ట్ర వ్యాప్తంగా సంపన్న వర్గాలకు మాత్రమే భారాస పార్టీ టిక్కెట్లను ప్రకటించడం తనకు బాధ కలిగించడంతో పాటు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా బీసీ అణగదొక్కుతున్నారనే నిరాశతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. మెదక్ జిల్లా చేగుంటలకు చెందిన భూమలింగం గౌడ్ తొలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నేతగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన మలిదశ ఉద్యమంలో సైతం కేసీఆర్‌తో కలిసి ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేశారు. షుగర్ ఫ్యాక్టరీలో డిప్యూటీ కమీషనర్ పదవిని సైతం త్యాగం చేసిన అతడిని రాష్ట్ర నేతగా ప్రత్యేక ఆహ్వానిత నేతగా పార్టీ కోసం పనిచేసినట్లు తెలిపారు. కానీ రాష్ట్ర సిద్ధించిన తరువాత బీఆర్ఎస్ పార్టీలో సబ్బండ వర్గాలకు ప్రాధాన్యత లేదనే విషయాన్ని నేరుగా బయటపెట్టకుండా ఎక్కడికక్కడే అణగదొక్కారన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే పదవులు వస్తున్నాయని, తనలాగ ఉద్యమంలో పనిచేసిన నాయకులకు ఎలాంటి ప్రాధాన్యత, పదవులు లేకుండా అణగదొక్కారన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీలకు సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కేవలం సంగారెడ్డి మినహా ఏ నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి బీసీలలో నేతలే లేరా అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లో రెండు ఎస్సీ రెండు ఎస్సీ రిజర్వుడు స్థానాలు పోనూ మిగిలిన ఎనిమిది స్థానాల్లో ఒకే స్థానాన్ని బీసీలకు కేటాయించి మిగితా స్థానాల్లో ఎక్కడ కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. పార్టీ కోసం ఎంతో చేసిన నేతలతో కనీసం సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని వారికి సీట్లు కేటాయించడం చాలా అన్యాయమన్నారు. అగ్రవర్ణాలకు ఇచ్చిన ప్రాధాన్యతలో కేవలం పది శాతం కూడా బీసీలకు దక్కనందునే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ రాజకీయాలపై ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తన అభిమానులు, బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలో చేరి సేవ చేస్తానని తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమలింగం గౌడ్

# బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎంపి ప్రభాకర్ రెడ్డి**

**దబ్బాక(అక్బర్‌పేటభూంపలి), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి ఆధ్వర్యంలో నూతన బిఆర్ఎస్ కార్యాలయాన్ని ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చేందారన్నారు. సంక్షేమ పథకాల్లో తెలంగాణ రాష్ట్రం ముందుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను కలుపుకుని పని చేదమన్నారు. ముచ్చటగా మూడో సారి కూడ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మరం స్వరూపబుచ్చయ్య, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, మిర్‌దొడ్డి ఎంపిపి గజ్జెల సాయిలు, పిఏసిఎస్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఆత్మకమిటీ డైరెక్టర్ భాస్కర్ చారి, గ్రామ సర్పంచులు పోతనక రాజయ్య, పుట్టగారి శంకర్, గుండా శంకర్, బండమీది బాలమణీమల్లయ్య, కలేరు శ్రీనివాస్, ఎంపిటిసి మంద చంద్రసాగర్, ఉప సర్పంచ్ వంగ నరేష్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మండల కుమార్, బిఆర్ఎస్ నాయకులు ఆరుట్ల నారాయణ రెడ్డి, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, జీడిపల్లి సురేష్, జీడిపల్లి శ్రీనివాస్, ముక్క వెంకటపతి, పాతూరి శ్రీనివాస్ గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు**

అక్బర్‌పేట భూంపల్లి పండల పరిధిలోని నూతన బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం అనంతరం పోతనక రాజయ్య ఆధ్వర్యంలో చిట్టాపూర్ గ్రామం నుండి 10 మందికి పైగా యువకులు బిఆర్ఎస్ పార్టీలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బుధవారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా గోల్ల స్వామి మాట్లాడుతూ పార్టీ భలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతూరి ప్రమోద్ కుమార్, మంతూరి సందీప్, మంతూరి పెంటయ్య, కమటం కొండయ్య, సిలవేని వెంకట్, తదితరులు ఉన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

## సిద్దిపేట పట్టాలెక్కిన రైలు

**సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు**

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** సిద్దిపేట ప్రజల 60 యే ండ్ల కలల కొద్ది రోజుల్లోనే పూర్తి స్థాయిలో నేరవేరబోతుంది. 60 యేండ్లుగా ఎదురు చూస్తున్న సిద్దిపేటకు రైలు పట్టాలెక్కింది. సిద్దిపేట టెస్ట్ రన్ విజయవంతమైంది. వచ్చే నాలుగైదు రోజుల్లో సిద్దిపేట నుంచి హైదారాబాద్, తిరుపతి, బెంగుళూరుకు రైలు ప్రయాణం ప్రారంభం కానుంది. అరు దశాబ్ధాల సిద్దిపేట రైల్వే కల తెలంగాణ స్వరాష్ట్రంలో నెరవేరింది. మంత్రి తన్నీరు హరీష్‌రావు దక్షిణ మధ్య రైల్వే అధికారులు, మంత్రులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి సిద్దిపేటకు రైలు కూత వినిపించేలా చేశారు. ఈ క్రమంలో బుధవారం నర్సాపూర్ వద్ద రైల్వే ఇంజన్ ట్రయల్ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల సాయిరాం, అరవింద్, సుందర్, చంద్రం, విజయ, నందాదేవి తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ శ్రేణులు



మాట్లాడుతున్న సీఈవో శైలేష్‌కుమార్

## పర్యావరణాన్ని కాపాడాలి : జడ్పీ సిఇవో

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని జడ్పీసీఈవో శైలేష్‌కుమార్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీకార్యదర్శుల స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్యం లోపించకుండా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి ట్యాంకులు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామస్థులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమం లో ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, పంచాయతీ కార్యర్శులు పాల్గొన్నారు.

## నేడు చాకరిమెట్ల దేవస్థానంలో హుండీ లెక్కింపు

**శివ్వంపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాకరిమెట్ల లోని శ్రీసహకార ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 14న ఉదయం 11 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, కార్య నిర్వహణాధికారి సార శ్రీనివాస్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషర్ శివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారావు హాజరవుతారని వారు తెలిపారు. సుమారు 11 నెలలకుగాను ఈ హుండీ లెక్కింపు జరపనున్నట్లు వారు వివరించారు. హుండీ లెక్కింపు సమాచారాన్ని ప్రజాప్రతినిధులు, సర్పంచి బాలమణి నరేందర్, ఎంపీటీసీ సువ్వుల దశరథలకు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సోమేశ్వర ఆలయానికి కేటాయించిన నిధులేక్కడా ?



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సోమేశ్వర ఆలయానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలు ఆలయ అభివృద్ధికి కోటి రుపాయలను కేటాయిస్తామని చెప్పి ఎళ్లు గడుస్తున్న ఆ ఊసే లేదని, చిన్నశంకరంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నూతన భవనానికి నిధులు కేటాయించడంలో జాప్యం చేయడం తగదన్నారు. కొర్విపల్లిలోని రెండు పడుక గదుల ఇళ్లను ఇంకెన్నాళ్లు అసంపూర్తిగా ఉంచుతారని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు శంఖుస్థానలు చేస్తున్నారే కాని, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశం, నాగరాజురెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేద్దాం

### -కాంగ్రెస్ నేత గాలి అనిల్‌కుమార్

**కొల్చారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ గడ్డపై తొలిసారిగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, దేశం నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీడబ్ల్యూసీ సభ్యులు వస్తారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ కోసం మరో అడుగు ముందుకు వేస్తున్నారన్నారు. మెనిఫెస్టోతో కూడిన గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి ఇవ్వనున్నట్లు తెలపిఆరు. ఈ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## మెదక్ బంద్‌ను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** నేటి(గురువారం) మెదక్ బంద్‌కు వర్తక, వాణిజ్య సంస్థలు సహకరించవద్దని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. గత నెలలో సీఎం కేసీఆర్ బహిరంగ సభలో చెప్పినవిధంగా మెదక్‌కు రూ.50కోట్లు, మిగాతా మున్సిపాలిటీలకు రూ.20కోట్ల చొప్పున, ప్రతి గ్రామానికి రూ.15లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఏడుపాయల అభివృద్ధికి 100కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం జరిగిందన్నారు. మెదక్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం జరిగిందని, 2024లో తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. మెడికల్ కాలేజీ కోసం రాజ్‌పల్లి శివారులో 890 సర్వే నెంబర్‌లో 33 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. హరీష్ రావును విమర్శించేస్థాయి మీది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలను విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, చింతల నర్సింలు, ఆర్. దివాకర్, జుబేర్ అహ్మద్, కిషన్, బాలరాజు, దోతి నారాయణ, కసాపురం కిరణ్, గంజి నవీన్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు. రేపటి మెదక్ బంద్‌కు వర్తక, వాణిజ్య సంస్థలు సహకరించవద్దు.

## విద్యార్థులకు ఒలంపియాడ్-2 పోటీల నిర్వహణ

**కొల్చారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతపై దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 4 నుంచి 15 వరకు జరుగుతున్న డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్-2 పోటీలను బుధవారం కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ప్రభుత్వ పాఠశాల, కొంగోడ్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కొంగోడ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎజాజ్ సుల్తానా, సర్పంచి బండి సుజాతరమేష్, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ అధ్యక్షులు జ్యోతి ప్రజ్వలన చేసి పరిశుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఎజాజ్ సుల్తానా, సయ్యద్ ఖాజా అలీ, బండి వెంకటేశ్వర్లు, కొంగోడ్‌లో సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, యాజమాన్య కమిటీ అధ్యక్షులు నవాత్ స్వామి, గోపాల్, ఉపాధ్యాయులు హిమబిందు, ఖాజా పాషా, ప్రవీన్, నవీన్, యశోద, ఫరానాజ్, కార్పెడ్ సంస్థ ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఒలంపియాడ్ పోటీలో పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

# జీతాలు ఒకటో తేదీన చెల్లించాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** ప్రతి నెల జీతాలు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కమిటీ సమావేశం మెదక్ పట్టణంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రంలో నేటికి 14 జిల్లాల్లోని ఉద్యోగులకు జీతాలు అందలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ఉద్యమాలకు స్పందించే గుణం ప్రభుత్వాలకు ఉండేదని, నేడు ఈ ప్రభుత్వం ఈ సున్నితత్వాన్ని కల్పోయిందని విమర్శించారు. ఈ ప్రభుత్వ కాలంలో రూపుదిద్దుకుంటున్న జీవోలు అన్నీ కోర్టు మెట్లు ఎక్కే విధంగా రూపుదిద్దుకుంటున్నాయని అన్నారు. గతంలో సీఎం అసెంబ్లీలో ఇచ్చిన హామీల మేరకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి అదనపు ఎంఈవో పోస్టులను మంజూరు చేయాలని, గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులు యాదగిరి, గోపాల్, మాయిజోద్దీన్, విఠల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు నీజ్, కొమ్మ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిబాబా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేంద్రప్రసాద్, హీరాలాల్, మధుసూదన్‌రెడ్డి, పద్మ, సత్యనారాయణ, సంగీత, జిల్లా నాయకులు నరసింహరావు, వెంకటస్వామి, సురేందర్, పిండి నాగరాజు, నారాయణగౌడ్, సుబ్బారావు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అశోక్ కుమార్



సుభాష్‌రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## బిజెపి దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సుభాష్‌రెడ్డి

**దుబ్బాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డిని ఎమ్మెల్యే రఘునంధన్‌రావు బుధవారం నియమించారు. అనంతరం సుభాస్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుభాస్‌రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇంతపెద్ద బాధ్యత అప్పగించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రతిష్టత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తలను కలుపుకుని పని చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, కౌన్సిలం మల్లా రెడ్డి, సుంకోజి ప్రవీణ్ కుమార్, మల్లా రెడ్డి, బాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**దుబ్బాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు 3 రోజులుగా సమ్మె నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయం నుండి ఎంపి క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీగా వెల్లి ఎంపి కొత్త ప్రబాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి తమ సమస్యల పరిష్కరించాలని వినతి పత్రాన్ని బుధవారం తమ క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సబ్బంది, నాయకులు పాల్గొనారు.

## దుబ్బాకలో యువత సత్తా చాటాలి

### మెదక్ ఎంపి, బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** యువత తలచుకుంటే ఏదైన సాధ్యమని, దుబ్బాకలో ఈసారి యువత సత్తా చాటాలని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకలో రాజినాకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో యువత సోషల్ మీడియా శిక్షణ తరగతుల సమావేశంలో తెలంగాణ టెక్నలజీ అభివృద్ధి సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పాటిమీద జగన్మోహన్ రావుతో కలసి మాట్లాడారు. ఉప ఎన్నికల్లో యువతకు మయా మాటలు చెప్పి ఎమ్మెల్యే రఘునంధన్ రావు మోసం చేశారని ఆరోపించారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిపనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవెయాలన్నారు. అబద్దపు ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ భలోపేతానికి యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూంపల్లి మనోహర్ రావు, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో గోయికార్ నర్సోజీ ఇటివలే మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాధితకుటుంబాన్ని ఆదుకోవాలని అక్బర్‌పేటభూంపల్లి మండల ఉపా ధ్యక్షుడు గజబింకర్ అశోక్‌ని ఆదేశించారు. శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలమేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యని అశోక్ అందించారు. వీరి వెంట నియోజకవర్గ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ గాజుల రమేష్, షేర్పల్లి స్వామిలు ఉన్నారు.

## ఓటరు నమోదుకు అఖిలపక్ష నాయకులు సహకరించాలి

### -అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులను ఓటరుగా నమోదు చేయించేందుకు అఖిలపక్ష నాయకులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్,కొడంగల్ అసెంబ్లీ-72 ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ అన్నారు.బుధవారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటరు నమోదు అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఓటరు జాబి తా ప్రకటించిన పేర్లు ఓటరు జాబితా తుది జాబితాలో గతంలో గల్లంతు కావడం జరిగిందని, ప్రస్తుతం అలాంటి తప్పులకు తావులేకుండా తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.ముస్తాక్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతు ఓటరు తుది జాబితాలో ఎవైనా పొరపాట్లు జరిగితే సంభందిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చుని,ఈ సారి ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఓటరుజాబితా పారదర్శకంగా ఉంటుందని తెలిపారు.సమావే శంలో ఆయా మండలాల తహశీల్దార్‌లు బి.విజయ్‌కుమార్, వెం కటేష్,సి.విజయ్‌కుమార్‌లతో పాటు అఖిలపక్ష పార్టీల నాయ కులు ఎండీ.ముస్తాక్, అసీఫ్‌ఖాన్, కృష్ణంరాజు, రమేష్‌బాబు, కె. చంద్రప్ప, మైహిమూద్, శ్యాంసుందర్‌లతో పాటు రెవెన్యూ అధి కారులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి

### -తాండూరు రూరల్ సిఐ రాంబాబు

**పెద్దేముల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని తాండూరు రూరల్ సిఐ రాంబాబు అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన శాంతియుత సమావేశానికి సిఐ రాంబాబు ముఖ్య అతిథిగా హజర య్యారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ ఇతరులను కించ పరిచే విధంగా మాట్లడరాదని, ఎవరిని కూడా చులకనగా చూడరాదని అన్నారు. తల్లిదండ్రులు, పెద్దల, గురువుల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. ఎన్నో కులాలు, మతాలు ఉన్న, భిన్నత్వంలో ఏకత్వంగా ఉండే దేశము భారతదేశమని అన్నారు. గత సంవత్సరము మాదిరిగానే ప్రస్తుత సంవత్సరము కూడా వినా యక చవితిని శాంతియుతంగా జరుపుకొని జిల్లాలోనే పెద్దేముల్ మండలం ఆద ర్శంగా నిలవాలని అన్నారు. మండపాల వద్ద నిర్వహకులు ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా కరెంటు విషయంతో చాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయకుల మండపాల ఏర్పాటు కోసం అనుమతులను తప్పనిసరి తీసుకోవాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషన్, ఎస్ఐ కాశీనాథ్, మారెపల్లితాండా, ఖానాపూర్, పాషపూర్ సర్పంచ్‌లు పాండు నాయక్, నర్సిములు, భరత్, ఏఈఓ వినయ్, నాయకులు పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, పెద్దేముల్ పంచాయతీ కార్యదర్శి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెంటే ఉంటాం, అధిష్టానానికి కట్టుబడి పనిచేస్తాం

### పిసిసి అర్గనైజేషన్ సెక్రెటరి కర్నల శ్రీనివాస్‌రావు

**దుబ్బాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** పిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తిక గౌడ్‌పై అబద్దపు ప్రచారాలు మానుకోవాలని చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వర్గానికి పిసిసి అర్గనైజేషన్ సెక్రెటరి కర్నల శ్రీనివాస్‌రావు ఘాటుగా హెచ్చరించారు. బుధవారం దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కత్తి కార్తీకగౌడ్ ప్రజలకు చేస్తున్న సేవలు, పనితీరు వల్ల ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కార్తీకగౌడ్‌పై బురద చల్లె ప్రయత్నం శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, మేము ఏ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి రాలేదన్నారు. కత్తి కార్తీకపై అసత్య ప్రచారాలు చేసి వారికి తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. కత్తి కార్తీకనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిచడం ఖాయమని, పార్టీ అధిష్టనం మేరకు పనిచేస్తామన్నారు. పార్టీ కోసం ఎవరు పని చేస్తున్నరో ప్రజలు, అధిష్టనం గమనించడం జరుగుతుందన్నారు. మరో సారి కత్తి కార్తీకగౌడ్‌ని విమర్శిస్తే ఉరుకునేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐరేని సాయి తేజ గౌడ్, భూపాల్ గౌడ్, జగ్గస్వామి, శ్రీనివాస్, మల్లేషం, ఏదుల్, చిట్టాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తీగల స్వామి గౌడ్, సత్యనారాయణ, గ్రామ ఉపాధ్యక్షుడు మంతూరి ప్రసాద్, క్యాషియర్ మంతూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మూల్ నివాసుల రాజ్యాన్ని సాదిద్దాం

### ఆర్ఎమ్ఎస్ నేత కుమార్

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** దేశ భూమి పుత్రులైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలైన మూల్ నివాసి ప్రజలు రాజ్యాధికార సాధనకు సంఘటితం కావాలని రాష్ట్ర మూల్ నివాస్ సంఘం రాష్ట్ర నేత డాక్టర్ కుమార్ పిలుపునిచ్చారు. డిబిఎఫ్, ఆర్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో చెపట్టిన పాదయాత్ర నాలుగవ రోజు అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలో జంగపల్లి, వీరారెడ్డిపల్లి, ఖాజీపూర్, అక్బర్‌పేటభూంపల్లి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారానికి, సంపదకు, సామాజిక న్యాయానికి దూరం చేసిన అధిపత్య రాజకీయాలను ఒడించి మూల్ నివాసుల రాజ్యాస్థాపనకు కృషి చేయాలన్నారు.ఇవియంలని రద్దు చేసి బ్యాలెట్ పద్దతిలో ఓటింగ్ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దుబాష్ సంజీవ్, దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న ఆటో... ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** వేగంగా వస్తున్న ఆటో మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో అందులో ఉన్న ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద ప్రయాణికులతో వేగంగా వస్తున్న ఆటో చెట్టును ఢీకొనడంతో ఆటోలో ఉన్న కుకునూరు గ్రామానికి చెందిన లక్ష్మీ, యాదమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో నర్సాపూర్ నుండి చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లికి వెళ్తున్న క్రమంలో కుకునూరు వద్ద లక్ష్మీ, తన కోడలు యాదమ్మ, మనుమరాలు మిల్కీలు వెల్దుర్తి ఆసుపత్రికి వెళ్లడానికి ఆటో ఎక్కారు. ఆటో బస్వాపూర్ వద్దకు రాగానే చెట్టును ఢీకొనడంతో లక్ష్మీ, యాదమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్, మిల్కీలకు అపాయం తప్పింది. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## హోంశాఖ మంత్రిని కలిసిన అవుట్ సోర్సింగ్ సిబ్బంది

**శంషాబాద్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

గత అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీ,మున్సిపల్‌లో పనిచేస్తున్న తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరు తూ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీకి బుధవారం వినతిపత్రం అందజేశారు.శంషాబాద్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అస్లాం ఖాద్రి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, ప్రతి నిధులు ఆయనను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. గ్రామ పంచాయతీ ఉన్నప్పటి నుండి తాముందులో పనిచేస్తున్నామని మున్సిపాలిటీగా మారి ఐదు సంవత్సరాలు అవుతున్నదని దా దాపు 15,20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న వారు కూడా ఉన్నారని ప్రభుత్వం దయ తలచి తమందరిని పర్మినెంట్ చేయాలని వారు కోరారు.చాలీచాలని జీతాలతో వాటర్‌వాన్, బిల్ కలెక్టర్,ఎలక్ట్రీషన్ ,పారిశుధ్య సిబ్బంది, సూపర్ వైజర్ల కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరారు.వీరి సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తా నని మహమూద్ అలీ హామీ ఇచ్చారు.మహమూద్ అలీని కలిసి న వారిలో ఎస్.రవి,ప్రవీణ్,యాదగిరి,సంజీవ, ఉన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

పాడి రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మం డలం అవుశాపూర్ గ్రామంలో బుధవారం ఉచిత పశువైద్య శిబి రం జరిగింది. మండల పశు వైద్యాధికారి పద్మిని ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని ఎంపీపీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. రైతులు పశువైద్య శిబిరాలకు పశువులను తోలుకుని వచ్చి వైద్యసేవలు పొందాలని కోరారు. వెటర్నరీ డాక్టర్ పద్మిని మాట్లాడుతూ 398 పశువులకు నట్టల నివారణ మందులతో పాటు గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో 36 పశువులకు సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మరో 62 పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వ హించినట్లు తెలిపారు. ఈ క్యాంపు ద్వారా 38 మంది పాడిరైతులు లబ్దిపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, స్థానిక నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, జేవీవో భూషణ్ కులకర్ణి, శంకర్ రెడ్డి, శోభ, వైద్య సిబ్బంది నాగు, గణేశ్, మేక ల కుమార్ పాడిరైతులు పాల్గొన్నట్లు తెలిపారు.

## 20వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల రిలే దీక్ష

**వికారాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన రిలే దీక్ష బుధవా రంతో 20 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చి న మారుస టి రోజే, అవసరమైతే ప్రతేక ఉత్తర్వులు జారీ చేసైనా మునిసి పల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను, ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి నేటికి అమలుకు నోచుకోలేదని దుయ్యాబ ట్టారు. 9 సంవత్సరాలు గడిచిన రెగ్యులర్ అనే మాటే ఎత్త డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రోడ్డు ఎక్కుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షులు చినయ్య, ఉపాధ్యక్షుడు ఎండి.దావుద్,జనరల్ సెక్రెటరీ వై.శం కర్, వినోద్ కుమార్, రాజు, ఆశయ్య, నాగేందర్, సల్మా, విజ యలక్ష్మి, గంగమ్మ, బిల్ కలెక్టర్లు జగదీష్, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న దళితులు

### దళితబంధు లబ్ధిదారుల ఎంపికలో

## బుడగజంగాలు, దళితుల మధ్య ఘర్షణ

### -ధర్నా నిర్వహించిన దళితులు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల్లో దళితబంధు లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని కుకునూరు గ్రామంలో దళితబంధు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా గ్రామంలోని బుడగజంగాలు సైతం ఎస్సీ సర్టిఫికెట్లు పొంది ఉండటంతో మాకు దళితబంధును వర్తింపజేయాలంటూ కోరారు. దీంతో సుమారు 150 మంది ఉన్న దళితులు మా వద్దకు రాకుండా గ్రామ కార్యదర్శి బుడగ జంగాల వద్దకు వెళ్తున్నారని ఆందోళన చేపట్టడంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఒకరిని ఒకరు తోసుకుంటూ చొక్కాలు చించుకున్నారు. అనంతరం దళితులు అంబేద్కర్ చౌరస్తా వద్దకు దళితులమైన మాకే దళితబంధు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి శాంతింపజేశారు. ఏది ఏమైనా దళితులమైన మాకే దళితబంధు దక్కాలంటూ దళితులు అధికారులను కోరారు.

## నల్లబ్యాడ్జీలతో టిడిపి నేతల నిరసన

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ ఆదేశాలమేరకు ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి గంగాధర్‌రావు సూచనల మేరకు తెలుగు దేశం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మెదక్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎండి. అఫ్జల్, పట్టణ అధ్యక్షులు కరీం, మండల అధ్యక్షులు దమ్ము యాదగిరి, కరుణాకర్, వెంకటేశ్వరరావు, విష్ణుమూర్తి, అడివయ్య పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం :ఎంపిపి



ఆయుష్మాన్ భవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మంజుల, వైద్యాధికారి రమేష్ నాయక్ తదితరులు

**కొల్చారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని కొల్చారం ఎంపీపీ కోరబోయిన మంజులకాశీనాథ్ అన్నారు. బుధవారం కొల్చారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము లాంఛనంగా ప్రారంభించిన ఆయుష్మాన్‌భవ్ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మంజుల కాశీనాథ్ హాజరై వైద్య సిబ్బందితో కలి కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతి వ్యక్తికి ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రారంభించబడిన ఈ కార్యక్రమం వచ్చే రోజుల్లో ఎంతో ఉపయోగకరంగా మారనుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో సిబ్బందితో కలిసి అవయవ దానంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రమేష్ నాయక్, హోమియోపతి డాక్టర్ హర్ష, సూపర్‌వైజర్స్ ఏసుమణి, గ్రేస్ వినోలియా, ఏఎన్ఎం సరిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలకు బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆసరా

**శివ్వంపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** పేదరింలో ఉన్న ఒంటరి మహిళలు, భర్తలు లేని మహిళలకు ఐటీసీ సహకారంతో బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆసరగా నిలుస్తూ ఆర్థికంగా ఎదగాలని రుణాలు అందజేయడం జరుగుతుంది. ఐటీసీ సహకారంతో శివ్వంపేట మండలానికి కోటి రూపాయలు మంజూరైనట్లు బంధన్ స్వచ్ఛంద సంస్థ టీమ్ లీడర్ ఆంజనేయులు తెలిపారు. మొదటగా బంధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శివ్వంపేట, గూడూరు గ్రామాలకు చెందిన 15 మంది ఒంటరి మహిళలకు తోపుడు బండ్లు అందజేయడం జరిగింది. పేదరికంలో మగ్గుతున్న ఒంటరి మహిళలను ఆర్థికంగా ఆదుకొని పురుషులతో సమానంగా ఎదగాలనే సదుద్దేశంతో ఐటీసీ సహకారంతో పూర్తి ఉచితంగా 10 వేల నుండి 20 వేల రూపాయల వరకు అందజేస్తున్నట్లు శివ్వంపేట బ్రాంచ్‌మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఏరియా కోఆర్డినేటర్ నవీన్ తెలిపారు. బంధన్ స్వచ్ఛంద సంస్థ తరపున హోటళ్లు, ఫుట్‌వేర్, స్టీల్ దుకాణాలు, పాణిపూరి, కూరగాయాలు అమ్ముకోవాలని చిన్న తరహా దుకాణాలకు రుణాలు అందజేస్తున్నారు. మండలంలోని 37 గ్రామ పంచాయితీల్లో ఉన్న ఒంటరిమహిళలు, భర్తలేని వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. తమ సంస్థ ఇస్తున్న రుణాలతో మహిళలు ఎంచుకున్న వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నదే బంధన్ స్వచ్ఛంద సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. భర్త లేని వారు, ఒంటరి మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. బంధన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది వినయ్, మనోజ్, అంజలిలు పూర్తి వివరాలు తెలియజేస్తున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడరంగాలో రానించాలని, క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు అన్నారు. బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలో భూంపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటుగా దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వరంలో ఆటపోటీలు ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునంధన్ రావు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో పాల్గొనడంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడ రంగంలో రానించి జిల్లా స్థాయి నుండి దేశ స్థాయి వరకు రానించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, గజ్జెల సాయిలు, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ భాస్కర చారి, పిఎసిఎస్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జిడిపల్లి, ఎంపిటిసి ఆస్క రవి, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే



రిలే నిరాహార దీక్షల్లో జేఏసి నాయకులు

## 3వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**చేర్యాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** రెవెన్యూ డివిజన్ జెఏసి నాయకులు చేస్తున్న రిలేనిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకుంది. బుధవారం దీక్షల్లో మద్దూరు మండలం జాలపల్లి, దూళ్మిట్ట జేఏసి నాయకులు కూర్చున్నారు. దీక్షకు మద్దతుగా మద్దూరు జడ్పీ ఫ్లోర్ లీడర్ గిరికొండల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రజలు, జేఏసి నాయకులు ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ అధికార పార్టీ నేతలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి నిజాయితిని చాటుకోవాలన్నారు. లేదంటే ఈ ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, కో-చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి, గద్దల మహేందర్, సుందరగిరి భాస్కర్, ఈరి భూమయ్య, ఐలేని మహిపాల్, బందారం సాగర్, యాదగిరి, రాళ్ళబండి నాగరాజు, తడక లింగం, తాడెం వెంకటస్వామి, కొంగరి వెంకటస్వామి, గూడ రాజిరెడ్డి, పోతుగంటి ప్రసాద్, ఎగుర్ల ఎల్లయ్య, జంగిలి యాదగిరి, బోయిని మల్లేశం, బండ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### వీరన్నపేటలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

**చేర్యాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండపాక బిక్షపతి, ఎంపిటిసి శివశంకర్, ఉపసర్పంచ్ గౌండ్ల వెంకటేశం, కమిటీ అధ్యక్షుడు బింగి చంద్రం, ఉపాధ్యక్షుడు సుర్వ శ్రీకాంత్, కార్యదర్శి గౌండ్ల సాయిబాబ, మేక రమేష్, చిగుళ్ల కరుణాకర్, సింహ చంద్రం, బైరా లింగం, గౌండ్ల రామస్వామి, డోల్ బృందం అధ్యక్షులు బైర అనిల్ కుమార్, కురుమ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ వద్ద విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న దీక్షకు బుధవారం వారు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులైన ఆర్టిజెన్సు ను అర్హతను బట్టి జూనియర్ లైన్‌మెన్లను సబ్ ఇంజనీర్ తదితర పోస్టులు ఇవ్వాలన్నారు. విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరికాదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఈనెల 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన సభకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మధు, గయాజుద్దీన్, ఫయాజ్, రాకేష్ పాల్గొన్నారు.

## ఫీడర్ చానల్ పనులు ప్రారంభించిన ఎంపిపి



ఫీడర్ చానల్ పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి

**కొమురవెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్రిముచ్చాల గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న కరెంటు సమస్యకు మోక్షం లభించింది. బుధవారం చిట్యాల సబ్ స్టేషన్ నుంచి సపరేట్ ఫీడర్‌కు పనులను ఎంపిపి తలారి కీర్తనకిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఈ కనకయ్య, నర్సి ఒహార్‌రెడ్డి, నర్సింగరావు,కృష్ణారెడ్డి, కిషన్, సిద్ది మాల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, కనకయ్య, రవీందర్‌రెడ్డి, రాజయ్య, నరేందర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



ఆర్సివో నిర్మలకు వినతి పత్రం అందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** జిల్లాలోని టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బుధవారం రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని కోరుతూ ఆర్సిఓ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

### శాంతియుత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్ఐ నరేష్ అన్నారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహక సభ్యులతో పాటు గ్రామస్తులతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద ఎలాంటి డీజే సౌండ్ ఏర్పాటుచేయొద్దన్నారు. డీజేసౌండ్ ఏర్పాటుచేసిన శాంతిభద్రతలకు భంగం కలిగించిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదిరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ నరేష్

# మోడల్‌గా హుస్నాబాద్ ఎసిపి కార్యాలయ నిర్మాణం

**ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

పట్టణంలో రూ.2 కోట్ల 20 లక్షలతో అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయ భవనం నిర్మించనున్నట్లు మంత్రి ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఈ మేరకు హుస్నాబాద్‌లో ప్రారంభి ంచనున్న సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవనాలను ప్రార ంభించిన సందర్భంగా ఆయన ఈ భవనానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతతో కలిసి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం ఆధునిక పద్ధతిన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో 2700 చదరపు అడుగులతో సువిశాలమైన గ్రౌండ్‌ఫ్లోర్‌తో ఫస్ట్‌ఫ్లోర్‌లో రెసిడెన్సీ సౌకర్యంతోకూడిన విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయ భవనాన్ని సత్వరమే నిర్మాణం చేపట్టాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచంచారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజితవెంకన్న, ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరన్, ఎస్ఐ తోట మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినీతిరుపతిరెడ్డి,కౌన్సిలర్లు గోవిందు రవి, వాల సుప్రజనవీన్‌రావు, కొంకటి నళినీరవీందర్ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ పట్టణంలో ఏసిపి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు, తదితరులు

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**కొండపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మృతుల కుటుంబాలను ఆర్‌బిఎస్ మండల కోఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయి బాబాలు కలిసి బుధవారం పరామర్శించారు. విశ్వనాత్‌పల్లిలో గొడుగు దేవవ్వ విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు రైతు బీమా, విద్యుత్ శాఖ ఇన్సూరెన్స్, బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్‌ను అందిస్తామని తెలిపారు. ఆదేవిధంగా బందారంలో బిఆర్ఎస్ నాయకుడు రాగుల నర్సింలు తల్లి లచ్చవ్వ ఆనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. వారి వెంట సర్పంచులు పొడిశెట్టి శ్రీనివాస్, గజ్వేల్ రజిత కర్ణాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొడెల మల్లేశం, అర్జున్‌పట్ల కనకయ్య, కొలుపుల గంగాధర్, ఉప సర్పంచ్ బట్ట వెంకటేష్, జగపతి ఎల్లం, నీల నర్సింలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాయవరం గ్రామానికి చెందిన కుక్కల పెద్దులు కుటుంబన్ని మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, మంగోల్ సర్పంచ్ కిరణ్‌కుమార్ చారిలు బుధవారం పరామర్శించి రూ॥ 5 వేలు ఆర్థిక సహాయన్ని అందించారు. కుక్కల పెద్దులు ఇటీవల్ల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. కార్యక్రమంలో అ గ్రామ సర్పంచ్ కుక్కల పావని కనకరాజు, వార్డు మెంబర్ నవీన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు గంపల రాజు, కుక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**కొండపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** లకుడారం గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు, విషయం తెలుసుకున్న రైతు బంధు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ మృతుని భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గాలి అనిల్‌కుమార్ తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండలంలోని కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందినే పలువురు నాయకులు, గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన 20 మందికి పైగా నాయకులు కార్యకర్తలు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరినవారికి గాలి అనిల్‌కుమార్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్, బిజెపి సిద్దాంతాలు నచ్చకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, కాగజ్‌మద్దూర్ సర్పంచ్ శివకుమార్, బోగ వెంకటేశం, మన్నె మల్లేషం, బోగ యాదయ్య, ఆంజనేయులుగౌడ్, నర్సింలు, బోగ శ్రీనివాస్, చాకలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కిషన్, వార్డు సభ్యులు వెంకటేశ్‌గౌడ్, మొయిజ్‌ఖాన్, శంకర్, అంజిరెడ్డి, పెంటాగౌడ్, రవిందర్, ఏగుల వెంకటేష్, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంట తడిపెట్టిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మెదక్ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య యాదగిరిలు బుధవారం మృతి చెందారు. వారి మృతదేహాలను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. అంత్యక్రియలకు రూ. 20 వేల ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు.

### ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్‌కు సన్మానం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనా మిట్టపల్లి గ్రామానికి చెందిన సిద్దారబోయిన శ్రీనివాస్‌ను బుధవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లిలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యదర్శి జీకూరు వెంకటస్వాఇ, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ నిమ్మ సుధాకర్‌రెడ్డి, సుడా డైరెక్టర్ ముత్యాల కనకయ్య, మామిండ్ల ఐలయ్య యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వంగ దుర్గారెడ్డి, నిమ్మ మధుసూదన్‌రెడ్డి, నిమ్మ ప్రతాప్‌రెడ్డి, అంజిరెడ్డి, గాడిచర్ల యాదగిరి, జీకూరు తిరుమల్, పుల్లూరి కనకయ్య పాల్గొన్నారు.



ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి

## అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మూడు రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్‌వాడిల సమ్మె ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు, అంగన్‌వాడి టీచర్ అన్నపూర్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రియాజ్‌అలీ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు హరీష్‌వర్ధన్, యూత్ కాంగ్రెస్ కౌడిపల్లి మండల అధ్యక్షుడు ధన్‌సింగ్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, పూల్‌సింగ్, అల్తాఫ్, అజ్జు, చక్రవర్తి, శంకర్, సోఫి, అఫ్రోజ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు బిజెపి సంఘీభావం



అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె బుధవారం మూడోరోజుకు చేరింది. సమ్మెకు బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నాయకులు రఘువీరారెడ్డి, గుండం శంకర్, బాల్‌రాజు, నగేశ్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి ఉద్యోగులు అనేక ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో గ్రామాల్లో పనిచేస్తున్న తమ కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల కడారి నాగరాజు, బిజెపి నాయకుల గుండం శంకర్, బాల్‌రాజు, నగేశ్, ప్రేమ్ కుమార్, మహేందర్, శేఖర్, అంగన్‌వాడి టీచర్లు అన్నపూర్ణ, విజయ, వరలక్మి, ఫరీదా, సువర్ణ,ధనలక్ష్మి, విజయ, మంజుల, స్వాతి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో నర్సోజి మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అదేశాల మేరకు బుధవారం బాధిత కుటుంబీకులను మండల ఉపాధ్యక్షులు గజభీంకర్ అశోక్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు గాజుల రమేష్, స్వామి తదితరులు ఉన్నారు.

## సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**బెజ్జంకి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్లుగా, అయాలుగా విధులు నిర్వహిస్తున్న వారి ఉద్యోగ విరమణ గడవును పొడగిస్తూ, ప్రత్యేక ఆర్థిక సహాయం కింద టీచర్లకు రూ.1 లక్ష, అయాకు రూ.50 వేల అందజేస్తామని ప్రభుత్వం జీవో జారీ చేయడంతో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే బాలకిషన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అంగన్‌వాడీలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి లింగాల నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, అయాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అంగన్‌వాడీ టీచర్లు, అయాలు పాల్గొన్నారు.



సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# అంగన్‌వాడీల సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర

**సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేషం**

**నర్సాపూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం యత్నిస్తుందని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.మల్లేషం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగులగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంగన్‌వాడిటీచర్లు,ఆయాలు 14 రోజుల ముందే అధికారులకు సమ్మె నోటీసను అందజేయడం జరిగిందన్నారు. అయితే ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడి టీచర్లపై, ఆయాలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగల సమ్మె విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ఆగస్టు 17వ తేదీన మంత్రి సత్యవతిరాథోడ్ అన్ని యూనియన్ నాయకులతో చర్చించిన అనంతరం రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ. 2 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి జివోలో మాత్రం లక్ష రూపాయిలు అంగన్‌వాడి టీచర్లకు, ఆయాలకు 50 వేల రూపాయిలు అని జారీచేయడం ఎంతవరకు సమంసమని ప్రశ్నించారు. కలెక్టర్ ఆర్డర్ పేరుతో ఎంపిడిఓలు అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యదర్శులు చేత తాళాలు పగులగొట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేసిన సమయంలో పంచాయతీల తాళాలను ఎవరైనా పగులగొట్టారా అని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తెలుసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకొక న్యాయం అంగన్‌వాడి టీచర్లకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మె విరమించే ప్రసక్తిలేదని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల కడారి నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేషం, కడారి నాగరాజు



పార్టీలో చేరిన వారికి కండువ కప్పి అహ్వానిస్తున్న పవన్

## ప్రజా సమస్యల పరిష్కారం సిపిఐతోనే సాధ్యం

**జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం సీపీఐ ద్వారానే సాధ్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో చేర్యాల ప్రాంతానికి చెందిన సామాజిక సేవకులు జంగిలి యాదగిరి, ఎగుర్ల ఎల్లయ్యలతో పాటు పలువురు సీపీఐలో చేరడంతో వారికి కండువాలు కప్పి అహ్వానించి మాట్లాడారు. దున్నేవాడికే భూమి కావాలని 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గణనీయమైన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పోరాటాలు చేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో సిద్దులు కనకయ్య, యాదగిరి, రాజు, మల్లేష్, రాజేందర్, కరుణాకర్, కిరణ్, రాములు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అందె అశోక్, కనుకుంట్ల శంకర్, కర్నాల చంద్రం, వెలుగల యాదిగిరి, తిగుల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వ్యాపారులు నిబంధనలు పాటించాలి : ఎవో

**హుస్నాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ఎరువుల వ్యాపారులు నిబంధనలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి నాగరాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం రైతు ఐక్యత సంఘం నాయకులు హుస్నాబాద్‌లో ఎరువుల వ్యాపారులు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని, యూరియ నిల్వ ఉంచుకుని లేదంటూ యూరియా కావాలంటే లింకు వస్తూలు, ఎరువులు తీసుకోవాలని రైతులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు ఒక్కో యూరియా బస్తాకు రూ. 10 నుండి రూ. 30 వరకు ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆరోపించిన నేపథ్యంలో ఆయన స్పందించి మాట్లాడారు. హుస్నాబాద్ మండలంలో యూరియా కొరత లేదని సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌లోనే ఎక్కువ నిల్వ ఉందని డీలర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, రైతులకు అక్కరలేని ఎరువులతో పాటు ఎంఆర్‌పి కంటే ఎక్కువ వసూల్లు చేస్తే వారి లైసెన్సు రద్దు చేస్తామన్నారు. హుస్నాబాద్ మండలంలోని ఎరువుల దుఖానాల్లో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

## కులవృత్తులకు పెట్టపీట వేస్తున్న బిఆర్ఎస్ సర్కారు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు సిఎం కెసిఆర్ కులవృత్తులకు పెద్ద పీటవేస్తున్నారని ఎంపిపి తలారి కీర్తన కిషన్, జడ్పీటిసి సిద్దప్ప అన్నారు. బుధవారం గౌరాయిపల్లి, మర్రిముచ్చాల గ్రామాలలో గొర్రెల పంపిణీ చేసి మాట్లాడారు. దళితులకు దళితబంధు, బీసీలకు బీసీబంధు, మత్స్యకారులకు ఉచితం చేప పిల్లల పంపిణీలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్య, వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సద్ది కృష్ణారెడ్డి, బోదుగం పద్మ కృష్ణారెడ్డి, కోహెడ రాజమణి శ్రీనివాస్, డాక్టర్ విజయసాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో బుధవారం పశుసంవర్ధశాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశం వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 40 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 125 పశువులకు గాలి కుంటు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయసారథి, సర్పంచ్, ఎంపిటిసి, విజయ డెయిరీ చైర్మన్, సిబ్బంది, గోపాలమిత్రలు సాయిలు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్‌లో ఘనంగా గురు పూజోత్సవం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

**వర్గల్, సెప్టెంబర్ 13(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల విద్యాధికారి సునీత, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, మండల ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌గౌడ్, సుబ్రహ్మణ్యేశ్వర్‌రెడ్డి, భాస్కర్, కనకరాజు, యూనియన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వయంభూ శంభు లింగేశ్వరునికి రుద్రాభిషేకం

**వర్గల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీస్వయంభూ శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసం మాస శివరాత్రి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, మంత్రపుష్పం, హారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి జంగం వీరభద్రయ్య శివస్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే శ్రావణమాస మాస శివరాత్రి రోజు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవాలయంలో లింగేశ్వరుడు కాశిని పోలి ఉండడంతో ప్రజలు, భక్తులు చిన్న కాశిగా పిలుచుకుంటూ ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు.

## రెవెన్యూ,అటవీ శివారులోని భూములకు పట్టాలను అందించండి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** అటవీ, రెవెన్యూ శివారు ప్రాంతంలోని భూములకు అధికారులు పట్టాలను అందించకపోవడంతో ప్రభుత్వ పథకాలు తమకు అందడం లేదని చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ శివారులోని 400 సర్వే నంబరులో 900 ఎకరాల భూమి అటవి శివారులో ఉండగా రెవెన్యూ పరిధిలోని 95 ఎకరాలకు పట్టాలను ప్రభుత్వం అందించింది. ధరణి పట్టా పుస్తకాలను అందించే సమయానికి ఆ సర్వేలో మిగిలిన భూములకు పట్టా పుస్తకాలను రెవెన్యూ అధికారులు అందించారు. గత 5 సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి 120 ఎకరాలకు పట్టా పాస్ పుస్తకాలను అందించగా వారికి కొత్త ధరణి పాస్‌పుస్తకాలు రాలేదు. రైతులు రెవెన్యూ పరిధిలోని పుస్తకాలను అందించాలని కోరినప్పటికి తమ పరిధిలో లేని వాటికి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేమని అధికారులు తెలిపారు. న్యాయం చేయాలని గ్రామస్థులు బుధవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. వారంలోగా గ్రామంలో సర్వే చేపట్టి రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రతి భూమికి పట్టాలను అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందిస్తున్న రైతులు

## అభివృద్ధి పనులపై సమీక్ష

**మునిపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులపై బుధవారం అధికారులు సమీక్ష నిర్వహించారు. మండల కేంద్రమైన మునిపల్లిలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో అభివృద్ధి పనులపై అధికారులు సమీక్షించారు. ఉపాధి హామి పథకంలో అవెన్యూ ప్లాంటేషన్, లేబర్ రిపోర్ట్, హార్టికల్చర్, కమ్యూనిటీ సోక్ పిట్స్ తదితర పనులపై చర్చించారు. గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు పంచాయితీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు తగు సూచనలు, జాగ్రత్తలు వివరించారు.

## జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కంగ్టి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలోని లిటిల్‌స్టార్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, ఖో-ఖో పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయిల క్రీడా పోటీలలో తలపడతారన్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, సుధీర్, అనిల్, పిఈటి లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్ ఏజంట్లకు పోస్ట్ కార్డులు



కాంగ్రెస్ బూత్ ఏజంట్లకు నియామక పత్రాలను అందజేస్తున్న సొసైటీ చైర్మన్ మారుతిరెడ్డి

**కంగ్టి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని ఎంకేమూరీ, సిద్దంగిర్గ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులను సిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, పిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డిల సూచనల మేరు బూత్ ఏజంట్‌లుగా ఎన్నుకుని పోస్టు కార్డు, ఛార్జి షీట్‌లను నాయకులు పంపిణి చేశారు. సొసైటటీ చైర్మన్ మారు తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిల్ పాటిల్, రాజు పాటిల్, గాళరెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, సిద్దన్న, ప్రకాష్, సొసైటీ డైరెక్టర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై కాంగ్రెస్ అవగాహన



**మనూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండల పరిధిలోని దవ్వూర్‌లో కాంగ్రెస్ నాయకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటుతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు వివరిం చారు.కాంగ్రెస్ నాయకులు శివగొండ, ఉమాకాంత్, శ్రీనివాస్, సిద్దిరాం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం దోహదం

**అల్లాదుర్గం,సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ కార్మీకుల కు ఉచితంగా చేపపిల్లలను ప్రతి గ్రామానికి పంపిణీ చేస్తూ వారి అభివృద్ధికి మత్స్య శాఖ జిలానఅధికారి డాక్టర్ రజిని అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అల్లాదుర్గం పెద్ద పటేల్ చెరువులో ప్రభుత్వ పరంగా వచ్చిన 2 లక్షల22వేల నాలుగు వందల ఇరవై చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు ఒకప్పుడు చేప పిల్లలను మత్స్య కారుల తెచ్చుకొని వదిలే వారన్నారు. ఇప్పుడు ప్రభుత్వమే చేప పిల్లలను వదిలి మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తుం దన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపి పి అధ్యక్షులు కాశీనాథ్, మత్స్య కారుల సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘ నాయకులున్నారు.

## బిఆర్ఎస్‌లో గ్రూపులు లేవు

### -అధిష్టానం సూచనలు పాటిస్తాం
### -క్రాంతి కిరణ్‌ను గెలిపించుకుంటాం
### -బిఆర్ఎస్ సీనియర్ నేత పల్లె సంజీవయ్య



విలేఖరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత సంజీవయ్య

**చౌటకూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధిష్టానం సూచనల మేరకు నడుచుకుంటామని, నియోజకవర్గంలో పార్టీలో గ్రూపులు లేవని బిఆర్ఎస్ సీనియర్ నేత పల్లె సంజీవయ్య పేర్కొన్నారు. మండలంలోని శివంపేటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంజీవయ్య మాట్లాడుతూ క్రాంతి కిరణ్‌ను మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం ఖాయమన్నారు. తాను గ్రూపులను ప్రోత్సా హిస్తున్నానని జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్దమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే మరో మారు రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా చేస్తాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యఓఉలు వీరశెట్టి, సమన్వయ సమితి అధ్యక్షులు మంతూరు జైపాల్‌రెడ్డి, నాయకులు ఆశీర్వాదం, గొంగులయ్య, అశోక్, ఎల్లేష్ ముదిరాజ్, ప్రమోద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**కంగ్టి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఉమ్మడి కంగ్టి మండలంలోని తడ్కల్ మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు యేసు, సుభాష్, హన్మండ్లు, మొండిసాయిలు, జైపాల్, లాలయ్య, దాసరి సాయిలు, ఎర్ర భూమయ్య, పెద్దసాయిలు, గంగమ్మ, బషవ్వ సోని, శోభవ్వ, బాలవ్వ, శాంతవ్వ, సంతోషవ్వ, శోబవ్వ, లక్ష్మిలను ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. జడ్పీటిసి కోట లలిత, ఆంజనే యులు, ఎంపి టిసి అంబాజీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు దత్తురావు, అంజయ్య చారి పాల్గొన్నారు.

### డిజిటల్‌లో ఆధిపత్యం కోసం యుద్ధం

డిజిటల్ రంగంలో ఆధిపత్యం చెలాయించాలని ఉవ్విళ్లూరు తున్న వారికోసం అద్భుతమైన అవకాశం ఎదురుచూస్తోంది. ఈ సెప్టెంబర్‌లో మిమ్మల్ని మీరు అద్భుతంగా నిరూపిం చుకునే అవకాశం సిద్ధంగా ఉంది. ఇప్పటి వరకు ఎవరూ చూడని పద్ధతిలో మునుపెన్నడూ లేని విధంగా భారతదేశపు అతి పెద్ద షార్ట్ వీడియో యాప్ మోజ్ ఈ అవకాశం కల్పిస్తోంది. మోజ్ కింగ్ మోజ్ క్విన్ పేరుతో దేశవ్యాప్తంగా మొదటి ఎడిషన్ పోటీని ప్రారంభించింది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిఆర్ఎస్ హయాంలోనే మండల అభివృద్ధి బాటలో దూసుకుపోయిందన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతున్నాయన్నారు. తన హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధితో ముందుకు పోతోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు, ఎంపిడిఓ షర్ఫొద్దిన్, తహసీల్దార్ మల్లేష్ కుమార్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నాగప్ప మాటి పాటిల్, సర్పంచ్‌లు శివాజీ రావు, సుమన్ బాయ్, విఠల్ రావు, తుల్జామా సిద్దేశ్వర్, మస్తాన్‌రావు, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, పెంటయ్య, అధికారులు అశోక్‌రెడ్డి, బాల్‌లింగం, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకుర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

**సిర్గాపూర్, కల్హేర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** గొల్లకుర్మల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు చెందిన 12 యూనిట్ల లబ్ధిదారులకు రెండో విడత కింద గొర్రెలను పంపిణీ చేశారు. సిర్గాపూర్ గ్రామానికి మొత్తం ఇప్పటికి 102 యూనిట్లను పంపిణీ చేశామని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. దేశంలో లేని పథకాలు మన తెలంగాణ రాష్ట్రం లో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్‌పాటిల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు రవీందర్‌పాటిల్, సంజీవరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రాజు, ఎస్టీసెల్ అధ్యక్షులు నారాయణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవను ప్రారంభించిన కార్పోరేటర్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డిజిటల్ పద్దతిలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆయుష్మాన్ భవ కార్యక్రమం వార రోజుల పాటు కొనసాగుతుందని, అందు ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలోని కానుకుంటలో పోలీసు ఠాణా వెనుకాల పోలీసు క్వార్టర్స్ ముందు ఉన్న బస్తీలో వేసిన సీసీ రోడ్డులను కార్పోరేటర్ పుష్పనగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగితెలుసు కున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న వీధి దీపాల స్థంభాలను తొలగిస్తా మని, క్వార్టర్స్ ముందు బస్తీ వద్ద నాలా చుట్టూ ప్రహారిగోడ శిథిలావస్థ పాడయి నందున కొత్త ప్రహారిగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పోరేటర్ పుష్ప నగేష్‌ను కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. బస్తీ వాసులు శ్రీనివాస్, రాజు, భీంరాజు, గౌస్, సాయి బాబా, శ్యామ్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా పెద్ద గౌడ్



గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా పెద్ద గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలో గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘం ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా బుదేరా పెద్ద గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులుగా పోగుల జగన్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పటేల్ వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గౌడ సంఘం అత్యధిక ప్రాధాన్యత వహించనుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు భార్గవ్ రామాగౌడ్, మెదక్ జిల్లా అధ్యఓఉలు యాదగౌడ్, సదాశివపేట పట్టణ సంఘం పెద్దలు శ్రీనివాస్‌గౌడ్, కొవ్వూరి రాఘుగౌడ్, కాశీగౌడ్, ప్రశాంత్‌గౌడ్, లింగం గౌడ్, హరిదాస్‌గౌడ్, రామాగౌడ్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనతో మహిళా రైతు మృతి

### రాస్తారోకో చేపట్టిన కుటుంబసభ్యులు



రాస్తారోకోను చేస్తున్న కుటుంబసభ్యులు,గ్రామస్థులు

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** తన వ్యవసాయ భూమి తనకు దక్కదెమో అని ఆందోళనకు గురై ఓ మహిళా రైతు గుండె పోటుతో మహిళా రైతు మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం అంబాజీపేటలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు,కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు..... గ్రామానికి చెందిన దోకి లక్ష్మీ(70)కి గ్రామ శివారులో 15 గుంటల వ్యవసాయ భూమి ఉంది. గత సంవత్సరంన్నర కాలం కిందట తన వ్యవసాయ భూమిలోని 8 గుంటలను భాగ్యనగరానికి చెందిన వ్యాపారుల పేరుతో నమోదైందని గత కొంత కాలంగా బాధపడుతూ ఉండేది. కాని ఆమె ఒక గుంట మాత్రమే అమ్మిందని కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపారు. చిన్నశంకరంపేట సర్పంచి సర్పంచి రాజిరెడ్డి కలుగచేసుకోవడం వల్లే ఆ భూమి వ్యాపారుల చేతులోకి పోయిందని ఆరోపిస్తూ కుటుంబసభ్యులు, గ్రామస్తులు మెదక్-చేగుంట రహదారిపై రస్తారోకో చేపట్టారు. స్థానిక ఎస్ఐ నారాయణ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళనను విరమించారు. ఈ విషయమై పట్టణ సర్పంచి రాజిరెడ్డిని విచారించగా దోకి లక్ష్మీ భూమికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె సంతకం లేకుండా భూమి పట్టా ఏలా మారుతుందని, సంతకం చేయడం వల్లే భాగ్యనగరం వ్యాపారుల పేరున నమోదు అయిందని తెలిపారు.

**ఎమ్మెల్యే పరామర్శ....** బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. బాధిత కుటంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు తదితరులున్నారు.

## దివ్యాంగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండ

**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** దివ్యాంగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. వికలాంగులకు ఆసరా పెన్షన్ పెంచిన పథకం ప్రొసీడింగ్‌లను బుధవారం ఎమ్మెల్యే వికలాంగులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ వికలాంగులకు 1000 రూపాయల నుంచి 4016 రూపాయలుపెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిదన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు అంజమ్మ, మోహన్‌రెడ్డి, గుండప్ప, విజయకుమార్, మాణెమ్మ, సయ్యద్ మోహియోద్దిన్, నర్సింహారెడ్డి, దాసరి మచ్చేందర్, తాజుద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, అనుషమ్మ పాల్గొన్నారు.



## నిబంధనలు పాటిస్తూ పండుగలు చేసుకుందాం

### -మండపాల నిర్వాహకులతో ఎస్ రాజేందర్‌రెడ్డి

**ఝరాసంగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రానున్న వినాయక చవతి పండగను పురస్కరించుకుని గ్రామాల్లో ఏర్పాటు చేసే గణేశ మండలాల వద్ద, గణపతి నిమజ్జనంలో పాటించాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి ప్రజలకు, మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పోలీసు ఠాణా ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల వద్ద అనుమతి పొందాకే విద్యుత్‌ను వినియోగించుకోవాలన్నారు. మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మండపాల వద్ద మద్యం సేవించకూడదని హెచ్చరించారు. మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎస్ఐ కృష్ణగౌడ్, గణేష ఉత్సవ కమిటి నిర్వాహకులు, ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు మైనంపల్లి ఆర్థిక సహాయం



చెక్కును అందిస్తున్న మైనంపల్లి హనుమంతరావు

**రామాయంపేట,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** నిరుపేద విద్యార్థి చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇంజనీరింగ్ కళాశాల ఫీజును చెల్లించి చేయూతను అందించారు. మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వెంకుగారి శ్రీనివాసరెడ్డి గత నెలలో అనారోగ్యంతో మృతి చెందగా, మైనంపల్లి హనుమంతరావు నేరుగా ఆయన ఇంటికి వచ్చి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడి చదువులకు పూర్తి బాధ్యత తీసుకుంటానని హామినిచ్చారు. గత నెలలో ఆయన ఇచ్చిన హామి మేరకు బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న శ్రీనివాస రెడ్డి కుమారుడి ఫీజు మొత్తం లక్షా 20వేలను బుధవారం హైదరబాదులోని మైనంపల్లి స్వగృహంలో అందచేశారు. శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామాయంపేట ఎంఎస్ఎస్‌వో బాధ్యుడు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, మేడి గణేష్, తాళ్ల క్రిష్ణాగౌడ్, సందిరి హరికృష్ణ పాల్గొన్నారు.

## అర్హులకు న్యాయం చేయాలి



ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. అర్హులకే సం క్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేస్తూ బుధ వారం చిన్నశంకరంపేటలో మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ ముట్టడి కార్యక్ర మం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదా రులకు గృహలక్ష్మీని అందించాలని, దరణి పోర్టల్ రద్దు చేసి, భూమి లేని పేదలకు భూములను అందించాలని, దళితబంధు ప్రతి గ్రామంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అనర్హులకే అందు తున్నా యని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టి స్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్లాల విజయ్, సుధాకర్‌రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, దశరథ్, కార్యదర్శి స్వామి, యువమోర్చ మండల అధ్యక్షుడు మహేష్, కోశాధికారి మధు, ఐటి సెల్ కన్వీనర్ మహేందర్, మైనార్టీ మోర్చ అధ్యక్షుడు సయ్యద్, మహిళా మోర్చ అధ్యక్షులు మంజుల, ప్రధాన కార్యదర్శి శివలక్ష్మీ, ఓబిసి మోర్చ అధ్యక్షుడు శంకర్, పట్టణ అధ్యక్షులు రాజు, శక్తి కేంద్రం ఇంచార్జిలు శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగాధర్ శ్రీను, టౌన్ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండలాధ్యక్షుడు రంజిత్ రెడ్డి, హవేళిఘన్‌పూర్ అధ్యక్షుడు, నిజాంపేట మండలఅధ్యక్షుడు చంద్రశేఖర్, రామాయంపేట మండల అధ్యక్షుడు శంకర్, రామాయంపేట మహిళా మోర్చ అధ్యక్షులు లావణ్య తదితర మండల నాయకులు,జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆలయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మొదటి ప్రదాన్యత ఇస్తోందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వనదుర్గా భవాని మాతకు బోనాలను సమర్పించి ఆలయాన్ని దర్శించుకుని వప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారుఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాభివృద్దికి ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను మంజురు చేసిందని గుర్తు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు కాటేజీ సౌకర్యం, మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామ పంచాయితీకి ప్రభుత్వం 15లక్షల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి ప్రభుత్వం 100 కోట్లు మంజూరు చేయడం పట్ల మెదక్‌తో పాటు నర్సాపూర్‌లో నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు ఆలయ కమిటి చైర్మన్, పలక మండలి సభ్యులు బాలాగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, అంజాగౌడ్, రాజు, సంజీవరెడ్డి, జగన్, గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, స్రవంతి శ్రీనివాస్, మల్లేశం దాసు రాణి, కిష్టయ్య, నవీన్, లావణ్యారెడ్డి, అశోక్, గంగాధర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## మహిళల ఆరోగ్యానికి సిఎం కేసీఆర్ కృషి : ఎంపిపి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ సద్ది ప్రవీణ, జడ్పీటీసీ చిన్న పాపని కుమార్‌గౌడ్ పాల్గొని ఆరోగ్య మహిళ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకున్న తర్వాత బాలింతలకు మహిళలకు ఆడపిల్లలకు వారికి అనుకూలంగా ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసుకొని అమల చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాళ్లబండి ముద్రికచారి, పార్టీ జనరల్ సెక్రటరీ తుడుం కాంతారావు, యూత్ అధ్యక్షులు పోతరాజు పోచయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండాగల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, నక్క విశాల్‌గౌడ్, సందీప్‌గౌడ్, ఎఫ్ఎంసి చైర్మెన్ ఎర్రోళ్ల శంకర్, పుట్టనాగులు, బేగంపేట్ మహేష్, యాదగిరి, జంగిటి మల్లేశా, గుండగల రాజు, భుదయ్య, బిక్షపతి, కృష్ణ పోతరాజు నవీన్ పాల్గొన్నారు.

## మండల మత్స్యశాఖ ఆత్మీయ సమ్మేళనం



నీలం మధును గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** గుమ్మడిదల వీరన్నగూడెంని మంగళవారం మండల మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు రోజులు సబంద వర్ణాలదే అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల మతాలకు అతీతంగా సమిష్టిగా పోరాడి మన హక్కులను అసెంబ్లీలో సాధించేవరకు మన రాజ్యం మనం పాలించుకునే వరకు రిజర్వేషన్ జనాభా ప్రతిపాదికనైన మన సీట్లు మనం సాధించుకొని మన ఉద్యోగాలు, మన నిధులు మన నియామకాలు, సాధించుకునే వరకు పోరాడుతూనే మన పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పటాన్‌చెరు అసెంబ్లీ స్థానం బరిలోదిగి పోటీచేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారాల మల్లేష్, మత్స్యశాఖ డైరెక్టర్లు ఉప్పరి వెంకటేష్, మహేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, హరికృష్ణ, శంకర్, మల్లేష్, బిక్షపతి, రామకృష్, దేవునిచెరువు నర్సింలు, సుంకరి శంకర్, జింక గోపాల్, దేశబోయిన బిక్షపతి, జిన్నారం మండల ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## దుర్గాభవాని ఆలయ పునర్నిర్మాణానికి పూజలు



దుర్గాభవాని ఆలయ పునర్నిర్మాణానికి పూజలు చేస్తున్న దృశ్యం

**జోగిపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నేరెడిగుంటలో పురాతన దుర్గాభవాని ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం నాడు గ్రామసర్పంచు చందులత వీరమల్లప్ప ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ ఆలయం శిథిలావస్థకు చేరటంతో గ్రామస్తులందరి నిర్ణయంమేరకు పాత ఆలయం స్థానంలో నూతన ఆలయం నిర్మాణానికి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధిపనులు బాగా జరుగుతున్నాయని, గ్రామస్తులకు అవసరమైన ఆలయం కూడా నూతనంగా నిర్మాణం చేస్తుండటం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లవ్వ క్రిష్ణాగౌడ్, ఉపసర్పంచు గున్నాల నాగప్ప,పట్లోళ్ల రాజుపటేల్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు శివరాజ్, రాజిరెడ్డి, ఉమాపతిస్వామి, పట్లోళ్ల సంగమేశ్వర్,అప్పారావు, గంగాధర్, బాపురెడ్డి, రాంరెడ్డి,సంగమేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వారాది శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులకేనా?

### విలేకరులతో కాంగ్రెస్ నాయకులు వెల్లడి

**మనూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకులకూ అందుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన మనూర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సర్పంచ్ రామచందర్, ఎంపిటిసి సభ్యులు రుక్మిణ భాయ్ దుండిరావు, తుల్జమ్మ, మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి శిరూర్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినా పట్టించుకునే నాథులే లేకుండా పోయారని ఆరోపించారు. నియోజకవర్గంలో దళిత బంధు, డబుల్ బెడ్‌రూంలు కేవలం బిఆర్ఎస్ నాయకులకు దక్కాయన్నారు. మండలానికి ఇప్పటి వరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇండ్లు రాలేదని వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసిన పంట రుణాలు వడ్డీలు కట్టుకునేందుకే సరిపోయాయన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, శివగొండ, సిద్దయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మతిన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తొలి వార్షికోత్సవం

భారతదేశంలోని అతిపెద్ద టాయ్‌ట్రైన్ నేపథ్య రెస్టారెంట్ ప్లాట్ ఫారమ్ 65 తన వరంగల్ అవుట్‌లెట్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ తొలి సంవత్సర ప్రయాణానికి అచంచలమైన మద్దతు అందించిన అభిమానులు అంకితభావంతో పనిచేసే సిబ్బంది చురుకైన వరంగల్ కమ్యూనిటీ ఈ వేడుకల్లో పాల్గొనటం ద్వారా ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మలిచారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లాట్ ఫారమ్ 65 ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.

### హెచ్ఎస్‌బీసీ సరికొత్త డిజిటల్ ప్రచారం

మిలీనియల్ ఇన్వెస్టర్లకు అవగాహన కల్పించేందుకు హెచ్ఎస్‌బీసీ మ్యూచువల్ ఫండ్ సిప్ హై ఇప్పుడు ఫేదే వలీ అదత్ అనే డిజిటల్ ప్రచారం చేపట్టింది. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు సాధించడంలో సిప్‌లకు గల రూపాంతర శక్తిని హైలైట్ చేసే సిప్ హై షేదే వలీఅదత్ అనే డిజిటల్ ఇన్వెస్టర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని హెచ్ఎస్‌బీసీ మ్యూచువల్ ఫండ్ ప్రారంభించింది.